
సుఫల
www.aksharamtelugudaily.com
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
ఆదివారం 26, మే 2024 పేజీలు : 4

## వడ్డేమాన్ శనేశ్వర స్వామి సేవలో
# తిలతైల అభిషేక పూజలు



**నాగర్ కర్నూల్ (అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల పరిధిలోని నందివడ్డేమాన్ గ్రామంలో గల శ్రీసార్ద సప్త శనీశ్వర దేవాలయం లో శనివారం తెల్లవారుజామున ఉదయకాల సేవలో ఉజ్జయిని పీఠాధిపతి శ్రీమద్ ఉజ్జయిని సదర్మ సింహ శ్రీశ్రీశ్రీ1008 జగద్గురు సిద్ధ లింగ రాజదేశికేంద్ర శివాచార్య భగవత్పాదులు శనీశ్వర మహాస్వామి స్వామి వారికి ప్రత్యేక తిలతైలా అభిషేక పూజలు ఆలయ ప్రధానఅర్చకులు గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి,శ్రీశైలదేవస్థాన ఉప ప్రధాన అర్చకులు గవ్వమఠం శ్రీశైలం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. పీఠాధిపతి స్వామి వారికి పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు.పీఠాధిపతి స్వామి వారిచే

## శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఏర్పాట్లు
# పకడ్బందీగా చేపట్టాలి
జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్, వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల కోసం స్థానిక ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలలో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ తనిఖీ చేశారు. రూట్ల వారిగా ఎన్నికల సామాగ్రి పంపిణీకి ఏర్పాటుచేసిన టేబుళ్లు, టేబుళ్లపై పోలింగ్ కేంద్రాల సంఖ్య, పోలింగ్ సిబ్బందికి చేపట్టాల్సిన వసతుల గురించి అధికారులకు సూచనలు చేశారు. రూట్ అధికారులు, పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి ఉదయమే వచ్చేలా చూడాలన్నారు. పోలింగ్ సిబ్బంది, పోలింగ్ సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్లుటకు బస్సులు, జిపిఎస్ ట్రాక్ సిస్టంతో సిద్ధంచేసి, సమయానికి డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరేలా చర్యలు చేపట్టాలన్నారు. బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కార్యాచరణ చేయాలన్నారు. జంబో బాక్సులకు క్లాత్ కవర్ లు సిద్ధం చేయాలన్నారు. జంబో బాక్సులు, పోలింగ్ సామాగ్రి రవాణాకై హమాలీల ఏర్పాటు చేయాలన్నారు. సెక్టార్ అధికారుల వాహనాలు జిపిఎస్ సిస్టం తో సిద్ధం చేయాలన్నారు. బ్యాలెట్ బాక్సుల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, ఓటరును ఫ్రిస్కింగ్ చేసి లోనికి పంపాలని, మిగతా2 లో..

## లంకె బిందేల పేరిట..
# లక్షలు దోచారు!



- అమాయక మహిళను అడ్డంగా ముంచిన కేటుగాళ్ళు
- మాయమాటలు నమ్మడంతో 30లక్షలు హాంఫట్
- అత్యాశకు పోయి అంతా పోగొట్టుకున్న మహిళ
- మోసపోయానని గ్రహించి ఠాణా మెట్లెక్కిన వైనం
- చాకచక్యంగా వ్యవహరించి ముగ్గురు కేటుగాళ్ళను పట్టుకుని రిమాండ్ కు తరలించిన వేములవాడ పోలీసులు
- దొంగ బాబాలను, పూజారులను, జ్యోతిష్యులను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించిన వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్

2లో.

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీల చేత మిడ్ మానేర్ డ్యాం కింద కొత్తగా తీసిన కాల్వ పక్కన ఉన్న కుప్పలు పోసిన కట్టకింద ఉపాధి హామీ కూలీలచే ట్రాక్టర్ల ద్వారా మొరం నింపే పనులు నడుస్తున్నాయి. మరి మొరం కుప్పల ఉపాధి హామీ కూలీల మీద పడి మరి జరగరాని సంఘటన జరిగితే మరి దీనికి ఎవరు బాధ్యత వహించాలని చెప్పి సిపిఎం పార్టీగా ఈ ప్రభుత్వాన్ని నేరుగా ప్రశ్నించడం జరుగుతుంది. మరి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కూలీలకు పనిచేసే చోట ఏదైనా ప్రమాదం జరిగితే ఇప్పటివరకు కూడా ఆ కుటుంబాలకు నష్టపరిహారం ఇచ్చిన దాఖలు లేదు మరి మొన్నటికి మొన్న కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో మట్టి పిల్లలు కూలి ఒక మహిళా చనిపోవడం జరిగింది. మరి రత్నంపేట గ్రామంలో ప్రమాదపు అంచున పని చేయించడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంటది కాబట్టి, తక్షణమే ఆ మొరం పనులు ప్రక్రియను నిలిపివేయాలని వారికి వేరే చోట ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని సిపిఎం పార్టీ పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుంది. అలాగే పని చేస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురుజాల శ్రీధర్ ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది.

- రాజన్న సిరిసిల్ల /వేములవాడ(అక్షరం న్యూస్)



# ప్రమాదపు అంచున ఉపాధి

- కూలీలచే పనిచేస్తున్న అధికార యంత్రాంగం
- ఉపాధి హామీ కూలీల ప్రాణాలకు భద్రత కరువు

2లో.



# పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి

- వాతావరణంలో వచ్చే మార్పులు, పరిసరాల పరిశుభ్రత లోపించడం వలన వ్యాధులు సంక్రమిస్తాయి
- డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష

2లో

# స్వతంత్ర అభ్యర్థి అశోక్ కుమార్‌కే బిఎస్పీ మద్దతు

**-బిఎస్పి జిల్లా అధ్యక్షులుచెరుకుపల్లి నాగేశ్వరావు**




**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ /మే 25/అక్షరం న్యూస్** : ఈనెల 27వ తారీకు నాడు జరగబోయే ఉమ్మడి వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు బహుజన నాయకుడు అశోక్ కుమార్ పాలకూరి కి రాష్ట్ర బీఎస్పీ పార్టీ మద్దతు ప్రకటించిన సందర్భంగా ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. ఉపేంద్ర సాహు ఖమ్మం జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు మాట్లాడుతూ నిరుద్యోగుల కోసం అశోక్ అకాడమీ పేరుతో కోచింగ్ నిర్వహిస్తూ అనేకమంది నిరుద్యోగులను ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్ది అదేవిధంగా నిరుద్యోగ యువత కోసం అహర్నిశలు పోరాటాలు చేసి జైలు జీవితం గడిపిన అశోక్ కుమార్ కి బహుజన్ సమాజ్ పార్టీ మద్దతు తెలపడం జరిగింది అన్నారు. కావున బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు మేధావులైన పట్టభద్రులు విద్యావంతులుబహుజన వాదులు అందరూ కూడా అశోక్ కుమార్ గారి సీరియల్ నం18 మీద మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి చట్టసభలో పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేయుటకు అశోక్ కుమార్ కి అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మద్దతును ఇచ్చిన బిఎస్పి పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్జి కుమారి మాయావతి జాతీయ కో-ఆర్డినేటర్ శ్రీ రాంజీ గౌతమ్ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ల కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు జిల్లా కార్యదర్శి పల్లెపొంగు విజయ్ కుమార్ నాయకులు గౌతమ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్‌మార్ మల్లన్నను గెలిపించండి

**- బీసీ కుల ఖమ్మం జిల్లా సాధన సమితి**



**ఖమ్మం జిల్లా/ఖమ్మం రూరల్ /మే 25/అక్షరం న్యూస్ :** ఈనెల 27 న జరగనున్న నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్ట భద్రుల శాసనమండలి ఎన్నికలల్లో ఇండియా కూటమి అభ్యర్థి తీన్ మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత వేసి గెలిపించాలని బీసీ హక్కుల సాధన ఖమ్మం జిల్లా సమితి విజ్ఞప్తి చేసింది. శని వారం జిల్లా సమితి సమావేశం గిరి ప్రసాద్ భవన్ లో మేకల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది . ఈసమావేశంలో సీనియర్ నాయకులు సింగు నరసింహారావు మాట్లాడుతూ వీవిద వృ త్తులాల్లో రంగాల్లో ఉద్యో గలు. కార్మికులు నిరుద్యోగులు బలహీన వర్గాల ల్లో వున్న పట్టభద్రులు అందరు తీన్ మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు. నూనె శశిధర్. సీత మహాలక్ష్మి పీట్ల కృష్ణ మూర్తి తాటి నిర్మల తది తరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక మల్లన్న..

**- కామంచికల్ మాజీ సర్పంచ్ పొంగులేటి వీరాభిమాని యాదాల లింగయ్య హైమావతి**



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ /మే 25/అక్షరం న్యూస్:** లక్ష గొంతుల దిక్కార స్వరమై, ఒక్క గొంతుగా మారిన తీన్మార్ మల్లన్నను పట్టభద్రుల ప్రతినిధిగా నల్గొండ -ఖమ్మం - వరంగల్ ఎమ్మెల్సీ గా గెలిపించుకుందామని కామంచికల్ మాజీ సర్పంచ్ పొంగులేటి వీరాభిమాని యాదాల లింగయ్య హైమావతి అన్నారు. తీన్మార్ మల్లన్న ప్రశ్నించే గొంతుక అతడో విప్లవ కెరటం ఎగసిపడే అగ్ని జ్వాలా కాదు ఉద్యమాల తుఫాన్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ యువజన వ్యతిరేక విధానాలపై పోరాడినారని అన్నారు. ఆపదలో ఉన్న పేద ప్రజల ఆపద్బాంధవుడిగా ప్రజలకు అండగా ఉంటున్నాడని అన్నారు. మల్లన్న గెలుపుతోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కరించబడుతాయి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ నాయకుడు నవీన్ గుప్తా



**మెదక్ బ్యూరో, శివ్వంపేట, మే 25 (అక్షరం న్యూస్):** శివంపేట మండలం చిన్న గొట్టుముక్కల లో ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకుడు నవీన్ గుప్తా రైతులు ఎదుర్కొంటున్న సెంటర్లో జరుగుతున్న ఇబ్బందులను రైతులు నవీన్ గుప్త దృష్టికి తీసుకువచ్చినారు ఈ విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడిన నవీన్ గుప్త మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల నుండి వడ్లను తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రతి గింజ కొనడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం వెంకటేశ్వర్లు పిఎసిఎస్ కార్యదర్శి మధు కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# పంటలు వేసే సమయం వచ్చింది.. ఇంకా వడ్లు కొనుగోలు చేయని ప్రభుత్వం

**- కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతన్న కుటుంబాలకు భరోసా లేకుండా పోయాయి**
**- ప్రభుత్వం కండ్లు మూసుకొని పడుకుందా ఇంకా మేలుకోదా**
**- ఇకనైనా కళ్ళు తెరుచుకొని రైతన్న కుటుంబాలను ఆదుకోవాలి**
**- బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష**



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా మే 25 అక్షరం న్యూస్:** మండలంలోని జాఫర్ ఖాన్ పేట గ్రామంలో ఐకెపి సెంటర్ ను శనివారం రోజున పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష పరిశీలించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ మళ్లీ పంటలు వేసే సమయమైంది కానీ ఇంకా వడ్లు కొనుగోలు చేయలేని పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడడం ఇలా చూసుకుంటే ఎన్నో గ్రామాల్లో ఇంకా కూడా వడ్లను కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉందన్నారు ఇలాంటి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన రైతన్న కుటుంబాలకు నేడు భరోసా లేకుండా పోతుంది అన్నారు ప్రభుత్వం కండ్లు మూసుకొని పడుకున్నదా ఇంకా లెవ్వదా? ఇకనైనా కళ్ళు తెరుచుకొని రైతన్న కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఎన్నికల ముందు ధాన్యం కొనుగోలుకు కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తా అన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు 1 క్వింట కు 10 కిలోల కటింగ్ చేస్తుంది రైతులందరూ కటింగ్ సమస్యతోనే బాధపడుతున్నారు కావున వడ్లు తడిచిన మొలకెత్తిన కొంటామని అంటున్నారు కానీ కటింగ్ చేస్తున్నారు రైతుల సమస్యలు తెలుసుకొని వెంటనే కటింగు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఎన్నో హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ఒక్కటి కూడా అమలు చేయకపోగా ఈరోజు వడ్లను కూడా ఇంకా కొనుగోలు చేయడం లేదు ఇకనైనా వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజల పక్షాన పోరాడడం జరిగింది ఈ కార్యక్రమంలో జాఫర్ ఖాన్ పేట గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు, వార్డు మెంబర్ తిప్పాని శ్రావణ్ కుమార్, యూత్ ఉపాధ్యక్షుడు ఏంబడి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి అందూరి నరేష్, మల్లెపూల కుమార్, గౌడ ప్రభాకర్, తోట శ్రీకాంత్, తిప్పాని శ్రీనివాస్, యాదగిరి సతీష్, సంఘ శ్రీనివాస్, పోషాలు కుమార్ తిప్పాని శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వయసేమో చిన్నది.. సేవా భావంతో మనసేమో పెద్దది..



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే - 25 (అక్షరం న్యూస్):** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబనికి చెందిన ఒక వికలాంగుడు అతడే ఓదెల నరేష్. శనివారం రోజున డాక్టర్ కొత్త కృష్ణవేణి శ్రీనివాస్ పెళ్లిరోజు సందర్భంగా వారి మీద ప్రేమ అభిమానంతో వేములవాడ లోని ఏరియా హాస్పిటల్ లో రోగులకు అరటి పండ్లు పంపిణీ చేసి తన అభిమానాన్ని చాటుకున్నాడు ఇలా పుట్టినరోజులు పెళ్లి రోజులు సందర్భంగా కూడా పలు సేవా కార్యక్రమాలు చేస్తుంటాడు గత మూడు సంవత్సరాల నుండి కొత్త కృష్ణవేణి శ్రీనివాస్ పెళ్లి రోజులు పుట్టినరోజులు సందర్భంగా వికలాంగుడు ఓదెల నరేష్ తన అభిమానాన్ని చాటుకుంటున్నాడు నరేష్ తల్లిదండ్రులు వృద్ధులు అయిన కొత్త కృష్ణవేణి శ్రీనివాస్. మీద ప్రేమాభిమానాలతో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అరటిపండ్ల పంపిణీ చేయడం జరిగింది ఈ వికలాంగుడు ఓదెల నరేష్ వయసు చిన్నదైనా కానీ ఆయన మనసు మాత్రం చాలా పెద్దది కొత్త కృష్ణవేణి శ్రీనివాస్ ను ఆ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న వికలాంగుడు ఓదెల నరేష్.

# విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన

**- కొనుగోలు చేసిన వాటికి విధిగా రసీదు తీసుకోవాలి**

**- మండల వ్యవసాయ శాఖ అధికారి అలివేణి**



**పెద్దపల్లి రూరల్ మే 25 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం చందపల్లి తుర్కల మద్దికుంట రాఘవాపూర్ బొంపల్లి ముత్తారం దస్త గిరిపల్లి గ్రామాల్లో విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల వ్యవసాయ అధికారి శ్రీమతికి అలివేణి మరియు వ్యవసాయ విస్తీర్ణాధికారులు శ్రీమతి శిరీష, శ్రీమతి శ్వేత వినయ్ స్పందన శ్రీమతి కల్పన సమావేశాలు నిర్వహించారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా విత్తన ప్యాకెట్లపై ఉండవలసిన వివరాలు అన్నీ సరిగా ఉన్నాయో లేదో చూసుకోవాలనీ, అదీకృత డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలి మరియు తప్పకుండా రసీదును తీసుకోవాలి ఆ సంచులను గాని విత్తన ప్యాకెట్లను గాని మరియు రసీదును జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి అలివేణి సూచించారు. ఈ సమావేశాల్లో పెద్ద మొత్తంలో రైతులు పాల్గొన్నారు.

# అనుమతి ఉన్న విత్తనాలు మాత్రమే విక్రయించాలి

**- ఏడిఏ సునీత**





**కరీంనగర్/సైదాపూర్,మే25(అక్షరం న్యూస్):** అనుమతి ఉన్న విత్తనాలు మాత్రమే విక్రయించాలని ఏడిఏ సునీత అన్నారు.శనివారం ఏవో వైదేహి,ఏ ఎస్ ఐ మల్లారెడ్డి లతో కలిసి విత్తన డీలర్ల తో సమావేశం నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమ వుతున్నందున వ్యవసాయ శాఖ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైదాపూర్ మండలం లోని విత్తన డీలర్లకు కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో హుజురాబాద్ ఏడిఏ సునిత మాట్లాడుతూ.. విత్తన డీలర్లు అందరూ కూడా అనుమతి ఉన్న విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకి బిల్లు తప్పనిసరిగా అన్ని వివరాలతో ఇవ్వాలని, విత్తన అమ్మకాల వివరాలు రైతు వారీగా రిజిస్టర్లో నమోదు చేయాలని,రైతుకు నష్టం కలిగేలా ఎలాంటి విత్తన అమ్మకాలు,ఎరువులు, పురుగుమం దుల అమ్మకాలు చేయకూడదని,ఏదైనా అనుమతి ప్రకారం లేకపోతే లైసెన్సు రద్దు చేయడంతో పాటు చట్ట ప్రకారం కేసు నమోదు చేయబడుతుందని,అదే విధంగా వర్షాకాలం పంట సాగుకై సన్నద్ధంగా ఉన్న రైతులకు కొన్ని సూచనలు తెలియజేశారు.రైతులు విత్తన కొనుగోళ్లలో అవగాహన కలిగి ఉండాలని,పత్తి ఇతర విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు లైసెన్స్ కలిగిన దుకాణాలలోనే విత్తనాలు కొనుగోలు చేసి బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని, విడి విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనుగోలు చేయొద్దని,బిల్లును పంట కాలం ముగిసే వరకు జాగ్రత్త పరుచుకోవాలని,ఇంకా ఉష్ణోగ్రతలు అధికంగానే ఉన్నందున లోతు దిక్కులు చేసుకుని భూమిలోపలి పొరలు ఎండకి ఎండినట్లయితే సుప్తావస్త లో ఉన్న పురుగులు, తెగుళ్ల కలిగించే హానికారకాలను అరికట్టవచ్చని,ముఖ్యంగా వరిలో మొగిపురుగు,పత్తిలో వేరుకుల్లు గత సంవత్సరం ఉధృతి ఎక్కువగా ఉండటం వలన వాటికి సంబంధించిన సుప్తావస్థ దశలను అరికట్టి తద్వారా వర్షాకాలంలో పంటలను కాపాడుకోవచ్చని, వరిలో గత పంట కొయ్య కాలు కాల్చకుండా నారుమడి వేసిన దగ్గరినుండి నాటు వేసే పొలంలో కూడా నీరు కట్టి, దున్ని,సూపర్ ఫాస్ఫేట్ వేసి కొయ్య కాలు భూమిలో మురిగేటట్లుగా చేస్తే వరిలో యూరియా అవసరం కొంతవరకు తగ్గించుకోవచ్చని, భూమి భౌతిక స్థితి,కర్బన శాతం పెరిగి పంట ఆరోగ్యంగా ఉంటుందని,సుప్తావస్థలో మొగిలో ఉన్న పురుగులు కూడా కొంతవరకు అరికట్టవచ్చని తెలిపారు.గిం జలు పొడి దుక్కిలో వేసే అలవాటు ఉన్న రైతులు ఋతుపవనాలు వచ్చిన తరువాత ఉష్ణోగ్రతలు తగ్గి,ఒకటి లేదా రెండు వర్షాలు పడిన తరువాతనే నీటి లభ్యత చూసుకొని వెళ్లాలని,ఉష్ణోగ్రతలు తగ్గకముందు విత్తనం వేసినట్లయితే విత్తనం మాడిపోయి మళ్లీ విత్తనం వేయాలంటే ఖర్చుతో పాటు విత్తన కొరత కూడా ఏర్పడే అవకాశం ఉందని,కావున తొందరపడి విత్తనాలు వేయవద్దని విజ్ఞప్తి చేస్తూ కార్యక్రమం అనంతరం పోలీస్ శాఖ తో పాటు మండలకేంద్రం లోని ఫెర్టిలైజర్ దుకాణాలు తనిఖీ చేశారు.కార్యక్రమంలో ఏఈఓ లు నిఖిల్ కుమార్,రజిత,డీలర్లు,రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి



**ఖమ్మం/ తల్లాడ మే 25 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం - ముద్దునూరు గ్రామానికి కాంగ్రెస్ నాయకులు కందుల జయరాజుదమాతృమూర్తి కందుల ఆరోగ్యమ్మ మృతి చెందారు. ఈ విష యం తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగ మయి దయానంద్ దంపతులు వారి నివాసానికి వెళ్లి ఆమె పార్థివదేహానికి సందర్శించి, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కు టుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజే శారు. ఎమ్మెల్యే వెంట తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## చాకరిమెట్లలో భక్తుల పూజలు





**మెదక్ బ్యూరో, శివ్వంపేట, మే 25 (అక్షరం న్యూస్):** శివ్వంపేట మండలం చిన్నగొట్టుముక్ల పంచాయతీ పరిధిలోని చాకరిమెట్ల సహకార శ్రీ ఆంజనేయ స్వామికి శనివారం సందర్భంగా ఫౌండర్ చైర్మన్ భాస్కరరాయిని ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై చందనాభిషేకం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు దేవి శర్మ, ప్రభు రాజశర్మ, అరేయ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

**- శివంపేట జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా**



**మెదక్ బ్యూరో, శివంపేట మే 25 (అక్షరం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో గాయపడిన నిరుపేద కుటుంబానికి మెదక్ జిల్లా శివ్వంపేట జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పై ఫోటోలో కుడి వైపు నుండి వరుసగా శివ, గౌస్, గ్రామ అధ్యక్షుడు నసిరుద్దీన్, రసూల్, మాజీ ఉపసర్పంచ్ బిక్షపతిరావు, ఎంపీటీసీ దశరథ, హఫీజ్ ,బాధితుని తండ్రి ఖదీర్, శంకర్ గౌడ్,నారన్ రావు, మాజీ ఎంపీటీసీ నర్సింగ్రావు, మాజీ సర్పంచ్ బాలమణి నరేందర్, పాపయ్య చారి, ఐదో వార్డ్ నెంబర్ సలీం, అక్బర్, మణికుమార్ ,అన్వర్, గుమ్మడి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు కొనేముందు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

**- అగ్రికల్చర్ ఆఫీసర్ సంధ్యారాణి**

**మెదక్ బ్యూరో, శివంపేట, మే 25 (అక్షరం న్యూస్):** రైతులు విత్తనాలు తీసుకునే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయం సహాయ సంచాలకులు సంధ్యారాణి అన్నారు. శనివారం మండల పరిధిలోని పిలుట్ల గ్రామంలో వ్యవసాయ శాఖ, ఏఐఓ ఆధ్వర్యంలో గ్రామాలలో రైతులకు కొనుగోలు చేసి విత్తనాలపై అవగాహన కలిగి ఉండాలని వారికి సదస్సులు వివరించారు. ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలని అన్నారు. కచ్చితంగా రైతులు ఫర్టిలైజర్ దుకాణదారుల వద్ద రసీదు తీసుకోవాలని సూచించారు. ఏవో లావణ్య, ఏఈవోలు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ పరిశీలన

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ బ్యూరో, నర్సాపూర్, మే25(అక్షరం న్యూస్):** నర్సాపూర్ బీ వీ ఆర్ ఐ టి కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఈ వీ ఎం స్ట్రాంగ్ రూమ్ ,పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ పరిశీలన కంట్రోల్ రూమ్ శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల హాల్ లను,మూడంచెల భద్రత పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో నర్సాపూర్ ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.